# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 22 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 2 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




### వారణాసిలో 13న

## మోడీ నామినేషన్

### భారీ ర్యాలీ నిర్వహించేలా ఏర్పాట్లు

వారణాసి,మే1(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్నికల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ ..మిగతా 2లో



### లోక్‌సభ ఎన్నికల బరిలో

## 525 మంది అభ్యర్థులు

హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నామినేషన్ల దరఖాస్తులను పరిశీలించి 525 మంది అభ్యర్థులు లోక్‌సభ ఎన్నికల్లో పోటీలో ఉన్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌తెలిపారు. హైదరాబాద్ లోని ఎన్నికల భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యధికంగా సికింద్రాబాద్‌లోక్‌సభ నియోజకవర్గంలో 45 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీలో ఉన్నారన్నారు. అలాగే 285 మంది స్వతంత్రులు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వికాస్ రాజ్ వివరించారు. లోక్శభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు అభ్యర్థులు ఎన్నికల తేదీలు కోవిన్ సర్టిఫికేట్ల నుంచి ప్రధాని మోడీ ఫొటో తొలగింపు: అందుకేనా? రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్ సభ నియోజకవర్గాల్లో ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు ఈసీ వికాస్‌రాజ్‌తెలిపారు. ఆదిలాబాద్‌లోక్‌సభ స్థానంలో ఒక్క ఈవీఎం మాత్రమే ..మిగతా 2లో

### మోదీ, అమిత్ షా

# నాపై పగబట్టారు

### బీజేపీ కుట్రలను బయటపెడతా

### సీఎం రేవంత్ సంచలన ప్రకటన





హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం): ప్రధాని మోదీ, అమిత్ షా తనపై పగబట్టి ఢిల్లీలో కేసు పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు బీజేపీ కుట్రలను బయట పెడతానంటూ సంచలన ప్రకటన చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జన జాతర సభలో ఆయన మాట్లాడారు. గుజరాత్ నుంచి తెలంగాణ గడ్డ మీదకి వచ్చి ఇక్కడి ముఖ్యమంత్రిని బెదిరింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ బెదిరించి భయపెట్టిన నిజాం, రాజాకార్లను ఇక్కడి ప్రజలు తరిమికొట్టారని తెలిపారు. 'బలహీన వర్గాలకు దక్కాల్సిన నిధులు, అవకాశాలు రాలేదు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించాను. దీనిపై మోదీ, అమిత్ షా ఢిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. ఢిల్లీ పోలీసులతోనే భయపెట్టాలని చూస్తున్నారు. ఈ కేసులకు రేవంత్ భయపడడు. మీ దగ్గర ..మిగతా 2లో



### రిజర్వేషన్ల రద్దుకు

## బీజేపీ కుట్ర

### మాస్టర్ ప్లాన్, ఆధారాలివే: రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం): 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) రాబోయే వందేళ్లలో చేయాల్సిన లక్ష్యాల కోసం పని చేస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. దేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని, రిజర్వేషన్లు తొలగించాలని ప్రాధాన్యంగా పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్, పౌర సవరణ చట్టం, యూనిఫాం సివిల్ కోడ్ అన్నీ ఆర్ఎస్ఎస్ విధానాలు అని రేవంత్ రెడ్డి అన్నారు. 17వ లోక్ సభలో ఇవన్నీ మోదీ సాధించారని.. రాబోయే 18వ లోక్ సభలో రిజర్వేషన్లను రద్దు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ప్లాన్ వేస్తున్నారని ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా మాట్లాడినట్లుగా ఓ వీడియో వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బుధవారం (మే 1) ప్రత్యేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి మూడింట రెండింతులు మెజారిటీ వస్తే దేశంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. తన వాదనలపై సరైన వివరణ ఇచ్చుకోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉందని డిమాండ్ చేశారు. ఎవరో సోషల్ మీడియాలో అమిత్ షా వీడియో వైరల్ అయితే.. తనను ఆ నేరం ఎందుకు నెడుతున్నారని ప్రశ్నించారు. "నన్ను ఎందుకు బాధ్యుడ్ని ..మిగతా 2లో

### దిశ నిందితుల ఎన్‌కౌంటర్ కేసులో

## పోలీసులకు ఊరట

### సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే



హైదరాబాద్,మే1(ఆర్ఎన్ఎ): 'దిశ' ఎన్‌కౌంటర్ కేసులో సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై పలువురు అధికారులు హైకోర్టు సింగిల్ బెంచ్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ వాదనల అనంతరం సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై విజయసేన్ రెడ్డి బెంచ్ స్టే ఇచ్చింది. 10 మంది పోలీసు అధికారులు ఈ ఎన్‌కౌంటర్ ఘటనలో పాల్గొన్నారని, వీరందరిపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి విచారణ జరపాలని గతంలో కమిషన్ తెలిపింది. పోలీస్ అధికారులు సురేందర్, నరసింహా రెడ్డి, షేక్ లాల్ మదార్, సిరాజుద్దీన్, రవి, వెంకటేశ్వర్లు, అరవింద్ గౌడ్, జానకీ రామ్, బాలు రాథోడ్, శ్రీకాంత్ ఆ జాబితాలో ఉన్నారు. వీరిపై ఐపీసీ 302, సెక్షన్ 201 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ జరపాలని కమిషన్ తెలిపింది. ఈ నివేదికపై అప్పటి షాద్‌నగర్ సీఐ శ్రీధర్‌తో పాటు తహసీల్దార్లు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్‌కౌంటర్ తర్వాత జరగాల్సిన ప్రొసిజర్స్‌లో లోపాలు ఉన్నాయన్న కమిషన్..'దిశ' నిందితులను ఉద్దేశపూర్వకంగానే కాల్పులు జరిపారని రిపోర్టు ఇచ్చింది. ఎన్‌కౌంటర్ వాడిన పిస్తోళ్ల వివరాలు ..మిగతా 2లో



### కాంగ్రెస్‌లో చేరిన

## ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే చాలా మంది కీలక నేతలు ఆపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. లేటెస్ట్ గా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బుధవారం ఆయన బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నుంచి పోటీ చేసిన ఆయన.. బీజేపీ అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అప్పటి నుంచి ఆయన కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరిగింది. దీంతో ఇవాళ బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన చేసిన ఇంద్రకరణ్ రెడ్డి..తన రాజీనామా లేఖను కేసీఆర్ కు పంపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , కడియం శ్రీహరి, తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ లో చేరారు. అలాగే ఆదిలాబాద్‌కు చెందిన మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి కూడా కాంగ్రెస్‌లో చేరారు.



### ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ కోసం

## పోరాడుతా

### తెచ్చుకున్న తెలంగాణను ఆగం కానివ్వను

### కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ కెసిఆర్

మహబూబాబాద్,మే1(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా అని కేసీఆర్ తేల్చిచెప్పారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ లో కేసీఆర్ ప్రసంగించారు. ఈ దేశంలో నరేంద్ర మోదీ ఏమన్న పని చేసిండా..? అంటే ఏం లేదు. రూ. 15 లక్షలు ఇస్తామన్నాడు.. వచ్చాయా?? బేటీ పడావో బేటీ బచావో, అమృత్ కాల్, మన్ను కాల్.. మషానం కాల్ అన్ని నినాదలే తప్ప ఏ ఒక్క పని జరగలేదు. నరేంద్ర మోదీ గోదావరిని ఎత్తుకుని పోతా అంటే సీఎం నోరు మూసుకుని ఉన్నాడు. ఇప్పటికే కృష్ణా నదిని కేఆర్ఎంబీకి అప్పజెప్పారు. ఇవాళ ఖమ్మం పట్టణంలో మురికి నీళ్లు వస్తున్నాయి. మహబూబాబాద్ నియోజకవర్గంలో డోర్నకల్, నర్సంపేటలో భయంకరంగా మంచినీళ్ల సమస్య వస్తుంది. ఎనిమిదేండ్ల పాటు మంచిగా ఉన్న కరెంట్ ఎక్కడ..? భగీరథ ఎక్కడ పోయిందని ఆలోచించాలి. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను గౌరవించలేదు. కానీ బీఆర్ఎస్ హయాంలో బంజారా భవన్, సేవాలాల్ భవన్ కట్టుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు పెట్టుకున్నాం. గిరిజన తండాలన్నీ జీపీలు చేశాం. కాబట్టి గిరిజన బిడ్డలు మీ యొక్క ప్రతాపం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చూపించాలి అని కేసీఆర్ కోరారు. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. మేం 15 వేలు ఇస్తమన్నడు. 15 వేలు రాలే.. పాత పది వేలు రాలేదు. ఒక్క ఉచిత బస్సు తప్ప ఆరు గ్యారెంటీలను ఆగం చేశారు. మంచినీళ్లు, కరెంట్ బాధ ఉంది. వడ్లు కొనే పరిస్థితి లేదు. వడ్లకు బోనస్ లేదు. వచ్చే పరిస్థితి కూడా లేదు. ఈ ఎన్నికల్లో మీ అందరూ ఏకమై యువకులు, లంబాడా మేధావులు, గిరిజనులు ఆలోచనతో పని చేయాలి. ఆలోచనతో పని చేస్తే ముందుకు పోయి విజయం సాధిస్తాం. బీఆర్ఎస్ ఉన్నప్పుడ ఎట్లుండే.. కాంగ్రెస్ పాలనలో ఈ ఐదు నెలలు ఎట్లుంది అని విచక్షణతో ఆలోచించాలి. తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను.

## అయోధ్య రాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి



### ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముర్ము

అయోధ్య,మే1(ఆర్ఎన్ఎ): అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘూరీ దేవాలయాన్ని వెళ్లి.. హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. సాయంత్రం సూర్య మహా హారతి కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైలు సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైలు సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘూరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని.. ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.

# దేశంలో మరోసారి మోది ప్రభుత్వమే: ఈటెల రాజేందర్

### కూకట్‌పల్లిలో బిజెపి విజయ సంకల్ప బైక్ ర్యాలీ ఈటెలకు మద్దతుగా భారి బైక్ ర్యాలీలో పాల్గొన్న మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం): దేశంలో మరోసారి మోది ప్రభుత్వం రావడం ఖాయమని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ 115 డివిజన్ కే.పీ.హెచ్.బీ కాలనీ, రోడ్ నంబర్ 1 మహాత్మా గాంధీ విగ్రహం నుండి టెంపుల్ బస్ స్టాప్ జంక్షన్ వరకు నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీలో ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో మాధవరం కాంతారావు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 100 సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరికయ్యారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ దేశంలో మోది హవా కొనసాగుతోంది, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు మరోసారి మోదిని ప్రధానిగా కోరుకుంటున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ నుండి ప్రధాని అభ్యర్థి మోది వారైతే మరి ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి పేరును సైతం ప్రకటించలేని అయోమయంలో


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మల్కాజిగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్

కూటమి నేతలు ఉన్నారనీ ఎద్దేవా చేశారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఫేక్ వీడియోలు చేస్తూ తమ కుటిల బుద్ధిని నిరూపించుకుంటుందని అన్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి నోటిసులు కూడా అందాయని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ చేస్తున్న అనైతిక చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అదేవిధంగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఇప్పటికే బిజెపి విడుదల చేసిన ఎన్నికల మానిఫెస్టో ప్రజా ఆమోదం పొందిందని గుర్తు చేశారు. సుస్థిర సుసంపన్నమైన పాలన మోది తోనే సాధ్యమని ఈ సందర్భంగా రాజేందర్ పేర్కొన్నారు. అనంతరం మాధవరం కాంతారావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఈసారి ఎంపిగా భారీ మెజారిటీతో విజయం తధ్యమని, అందుకు ప్రజల నుండి వస్తున్న అనూహ్య స్పందననే నిదర్శనమని అన్నారు. విద్యావంతులు, వివేకవంతులు, మేధావులైన మల్కాజిగిరి పార్లమెంటు వోటర్లు ఈనెల 13న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈసారి ఈటెల రాజేందర్ మరోసారి మోది నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బిజెపి నాయకులు పద్మయ్య, శ్రీకర్ రావు, షేక్ షాజహాన్, మూసా పేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా పదాధికారులు, డివిజన్ కమిటీ సభ్యులు, మహిళా మోర్చా శ్రేణులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.


పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

# శేరిలింగంపల్లిలో టిఆర్ఎస్‌కు పెద్ద షాక్

### కాంగ్రెస్ పార్టీలో జేరిన టిఆర్ఎస్ నాయకులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ , గౌడ్ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్,రామచందర్,లక్ష్మ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి .జి.రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకాలపై ఆహ్వానితులై కాంగ్రెస్ పార్టీ పలు అభివృద్ధి పనులు చేస్తుందని నమ్మకముతో వారు కాంగ్రెస్ పార్టీలో చేరమని తెలిపారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్

# జిహెచ్ఎంసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం): అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి కార్మికులకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శాలువా సన్మానించారు. హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే కార్మిక సోదర సోదరిమణులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజులకొద్దీ దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని, ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు క్రింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాటాలు చేశారని, చివరకు ప్రాణాలు సైతం త్రుణప్రాయంగా త్యాజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమని అన్నారు. 1923 లో మొదటిసారిగా భారత దేశంలో మేడే పాటించడం జరిగినదని, దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే కార్మికులే ఈ దేశానికి పట్టుకొమ్ములని, తమ కష్టముతో సమాజ సంపదను పెంచేది కార్మికులేనని, శ్రామికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్, అంజి , పులగం సుబ్బు, సత్య సాయి, గుణశేఖర్, నవీన్, మోటిపల్లి శివ, మారుతి, చిన్నందేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

మొదటి పేజీ తరువాయి...

చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని హోం మంత్రిత్వ శాఖ సీరియస్ అయి.. నా మీద సీరియస్ అయింది. ఆగమేఘాల మీద దేశ భద్రతకు ఏదో ముప్పు వచ్చినట్లుగా నాకు నోటీసులు ఇచ్చింది. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టింది. నన్ను విచారణకు రావాలని బలవంతం చేస్తున్నారు. ఢిల్లీ పోలీసులు కేంద్ర హోంశాఖ పరిధిలో పని చేస్తుంటారు కాబట్టి, వారినే నన్ను వేధించడానికి ఎంచుకున్నారు. రాష్ట్రాల పరిధిలోని పోలీసులు ఆ రాష్ట్ర ప్రభుత్వం కింద పని చేస్తుంటారు" "2000 ఏడాదిలో వాజ్ పేయి ప్రధానిగా ఉన్న సమయంలో ఓ గెజిట్ ఇచ్చారు. రాజ్యాంగంపై సమీక్షించాలని వాజ్ పేయి ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. రాజ్యాంగాన్ని మార్చుడానికి జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ ను వేశారు. 2002లో వెంకటాచలయ్య కమిషన్ స్పష్టమైన నివేదిక ఇచ్చింది. రాజ్యాంగాన్ని ఎలా సవరించాలో వెంకటాచలయ్య కమిషన్ నివేదిక ఇచ్చింది. అప్పుడు ఇచ్చిన నివేదిక ఇప్పుడు అందుబాటులో లేదు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బీజేపీకి లేకుండా పోయింది. ఎస్సీలకు సమానత్వం, హక్కులు లేని హిందూ రాష్ట్రం కావాలని ఆర్ఎస్ఎస్ రెండో సర్సంఘ్ చాలక్ గోల్వాల్కర్ రాశారు. కానీ దళితులకు కూడా సమాన హక్కులు ఇచ్చారని గోల్వాల్కర్ రాశారు. పదేళ్ల తర్వాత రిజర్వేషన్లు తొలగించాలని 2015లో గోల్వాల్కర్ సూచించారు. ఇప్పుడు రిజర్వేషన్ల రద్దుకు యత్నిస్తున్నారు. కుల ఆధారిత రిజర్వేషన్లు సరికాదని 2015లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంత కర్త ఎన్జీ వైద్య పత్రికల్లో వ్యాసాలు రాశారు" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. క్రమంగా ఒక్కో రాష్ట్రంలో బీజేపీ బలవంతంగా అధికారంలోకి వచ్చిందని.. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే వాటిని పడగొట్టి దాదాపు 8 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. "రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆరెస్సెస్ మూల సిద్ధాంతం. ఆరెస్సెస్ రాజకీయ కార్యాచరణ పేరే బీజేపీ. రిజర్వేషన్లు కాపాడడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత. ఆరెస్సెస్ విధానాలపై నేను స్పష్టంగా మాట్లాడుతున్నాను. నరేంద్రమోదీ కన్వర్టెడ్ బీసీ. అందుకే ఆయనకి బీసీలపై ప్రేమ లేదు. రిజర్వేషన్లు తొలగించాలని ఆరెస్సెస్ వందేళ్ల క్రితమే టార్గెట్ పెట్టుకుంది. రాజ్యాంగాన్ని సవరించాలి రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే బీజేపీ లక్ష్యం. ఎవరో సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే ముఖ్యమంత్రిపై కేసులు పెడుతారా? నన్ను ఎన్నికల ప్రచారం చేయకుండా బీజేపీ ప్రయత్నిస్తోంది. అమిత్ షా, మోదీ తమ పోలీసులతో నన్ను బెదిరించడం సాధ్యపడని విషయం. రాజ్యాంగం మార్చుడానికే వచ్చామని కేంద్రమంత్రి అనంత కుమార్ హెగ్డే ప్రకటించారు. లోక్ సభ మాజీ స్పీకర్ సుమిత్ర మహాజన్ రిజర్వేషన్లు అభివృద్ధికి ఉపయోగపడుతాయా అని మాట్లాడారు. ఎన్నికలకు ఇబ్బంది అవుతుందనే నేను మాట్లాడే విషయాలను పక్కదోవ పట్టిస్తున్నారు. నిజాలు మాట్లాడుతున్నందుకే నాపై ఢిల్లీలో అక్రమ కేసులు పెట్టారు. నేను మాట్లాడేది నాకోసమో, నా పార్టీ కోసమో కాదు. నేను మాట్లాడే విషయాలపై మోదీ, అమిత్ షా వాళ్ళ పార్టీ విధానాన్ని తెలిపదానికి వచ్చిన ఇబ్బంది ఏంటి? ఢిల్లీ పోలీసులు వస్తే మాట్లాడడం మానేస్తానని అనుకుంటున్నారేమో? బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు మద్దతు ఇచ్చినట్టే. ఈ ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి అనే చర్చ పక్కన పోయింది. ఈ దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవు. ముస్లింలకు ఉన్న రిజర్వేషన్లు బీసీ ఈ కింద ఇస్తున్నారు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

### లోక్‌సభ ఎన్నికల బరిలో

# 525 మంది అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి...

సరిపోతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘానికి చెప్పి అదనంగా కొన్ని ఈవీఎంలు రప్పిస్తున్నామని తెలిపారు. పోస్టల్‌బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్‌చేస్తున్నారని ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌తెలిపారు. హైదరాబాద్‌లో 3,986 పోలింగ్‌బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నామని, పోలింగ్‌కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఈసీ వికాస్‌రాజ్‌వివరించారు. మరోవైపు, ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబరు 1950 ఏర్పాటు చేశామని వికాస్ రాజ్ తెలిపారు. టోల్‌ఫ్రీ నంబరు ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35,809 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని, 15 వేల మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం అవుతుందన్నారు.



కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న జీ కవిత

# సీఐటీయూ, భవన నిర్మాణ రంగ కార్మికుల ఆధ్వర్యంలో మే డే వేడుకలు

బుద్వేల్, మే1(ప్రభాతఉదయం): రాజేంద్రనగర్ మండల పరిధిలో సీఐటీయూ ఆధ్వర్యంలో 25 ప్రాంతాలలో మే డే సందర్భంగా జెండాలు ఎగర వేయడం జరిగింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఆఫీస్ కాటేదాన్ ముందు సిఐటి యు జెండా ఆవిష్కరణకు సిఐటియు రంగారెడ్డి జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్, సిఐటియు జిల్లా కోశాధికారి జి కవిత హాజరై జెండా ఎగరవేసి మండల పరిధిలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపో ముందు, రాజేంద్రనగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీస్ ముందు జెండా ఎగరవేసారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు స్వామి అధ్యక్షతన నిర్వహించిన సభను ఉద్దేశించిలి ఆమె మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి... మతోన్మాద బీజేపీ విచ్ఛిన్నకర శక్తులను ఓడించండి అన్నారు. దేశంలో మేడే పోరాటాల స్ఫూర్తితో పెట్టుబడుదారుల, పాలకవర్గాల దోపిడీ, మహిళలపై జరుగుతున్న దాడులు, అణిచివేతలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. ఐక్యతను కాపాడుతూ శ్రామిక ప్రజలకు సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే శుభాకాంక్షలు తెలియజేసారు. అనేక సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బీజేపీ మోడీ సర్కార్ గత పది సంవత్సరాలుగా హరించి ఎనిమిది గంటల పని దినాలను రద్దు చేసి 12 గంటల పని దినాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ విధానం యాజమాన్యులకు మేలు చేసేందుకు ఉపయోగ పడుతుందన్నారు. కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం జరిగిందని వాపోయారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక చట్టాలు అమలు చేసే విధంగా, ట్రాన్స్పోర్ట్ , భవన నిర్మాణ .ఆశ .అంగన్వాడి. కాంట్రాక్ట్ .ఔట్సోర్సింగ్. ఎలక్ట్రీషన్ . ఆర్టీసీ. ఇలా అనేక రంగాల కార్మికులకు హక్కుల సాధన కోసం మనమందరం ముందుండి పోరాటం చేయాలన్నారు. ఈరోజు దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు దేశంలో ఉన్నటువంటి చరిత్రను వక్రీకరిస్తూ చూపిస్తున్నటువంటి బీజేపీ ప్రభుత్వం ను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి లౌకిక శక్తులను గెలిపించాలని ఆమె డిమాండ్ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ రామ్మోహన్ రావు. రాజేందర్ నగర్ మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి , భావన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి కురుమయ్య , సిఐటియు జిల్లా నాయకురాలు ఎన్. పార్వతి. ఎన్ జంగయ్య. భాస్కర్. మోహన్. బాలకృష్ణ. మొగులయ్య. నాగప్ప. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య. ట్రాన్స్పోర్ట్ నాయకులు . కాలే రాజు. ఇమ్రాన్. శ్రీకాంత్. ఆర్టీసీ నాయకులు .చంద్రయ్య. కృష్ణ. కపేట రాజు. చంద్రశేఖర్. మన్యం. వీరితోపాటు అనేక రంగాల కార్మికులు పాల్గొనడం జరిగింది..

### దిశ నిందితుల ఎన్‌కౌంటర్ కేసులో

# పోలీసులకు ఊరట

మొదటి పేజీ తరువాయి...

కూడా సరిగ్గా లేవని నివేదికలో పేర్కొన్న కమిషన్.. అప్పటి ఎన్‌కౌంటర్‌ను పూర్తిగా తప్పుబట్టింది. కమిషన్ రిపోర్ట్‌పై బుధవారం హైకోర్టు స్టే ఇచ్చింది. దిశా నిందితుల ఎన్ కౌంటర్ కేసులో పోలీసు అధికారులకు ఊరట లభించింది. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు స్టే విధించింది.. దిశ ఎన్ కౌంటర్ కేసులో పోలీసులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిర్పూర్కర్ కమిషన్ సూచించిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ రిపోర్టుపై ఏడుగురు పోలీసులు, షాద్ నగర్ తహసిల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక సరిగ్గా లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇవాళ విచారించిన హైకోర్టు.. కమిషన్ నివేదిక సరిగా లేదని స్టే విధించింది. షాద్ నగర్ తహసీల్దార్ ను అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది.



### మోదీ, అమిత్ షా

# నాపై పగబట్టారు

మొదటి పేజీ తరువాయి...

సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలు ఉన్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు. శపించారు. 5 రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లైనా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఎన్నో ఆటు పోట్లు చూశాను. గుజరాత్ నుంచి వచ్చి ఇక్కడ పెత్తనం చేద్దామనుకుంటున్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న పోటీ. ప్రెస్ మీట్ పెట్టి ఈ కుట్రలను బయటపెడతాను. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తుందో వివరిస్తా. రాష్ట్రపతి ప్రసంగంలోనే రాజ్యాంగం మార్పు అంశాన్ని చేర్చారు. దీనికి సంబంధించి అన్ని వివరాలు వెల్లడిస్తాను.' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా.? గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా.? ప్రధాని మోదీ భయపెడితే భయపడడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు.' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల అండతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పుడు జరుగుతున్న లోక్ సభ ఎన్నికలు గతం కంటే చాలా భిన్నమని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో బీజేపీ గెలవాలని చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మోయాలని చూస్తోందని మండిపడ్డారు.రిజర్వేషన్లకు సంబంధించి అమిత్ షా వీడియోను సర్క్యులేట్ చేశారన్న అభియోగంపై ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ గాంధీభవన్కు వచ్చి పీసీసీ చీఫ్ హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ పీసీసీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో వీడియో షేర్ చేసినందున విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఒకటో తేదీన రావాలని అందులో పేర్కొన్నారు. అయితే రేవంత్ రెడ్డి విచారణకు ఢిల్లీకి వెళ్లలేదు. ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం పంపించారు. ఈ నోటీసుపై వివరణ ఇచ్చేందుకు నాలుగు వారాల సమయం కావాలని కాంగ్రెస్ లీగల్ సెల్ లేఖలో కోరింది. సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి లోకసభ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్గా కొనసాగుతున్నారని.. ఎన్నికల ప్రచారంలో చాలా బిజీగా ఉండడంతో విచారణకు రాలేమని సమాధానం పంపారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ ఖాతాను నిర్వహించడం లేదని స్పష్టం చేశారు.

### వారణాసిలో 13న

# మోడీ నామినేషన్

మొదటి పేజీ తరువాయి...

వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రత్యర్థిగా యూపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. వారణాసి లోక్‌సభ స్థానానికి ఎన్నికల చివరి దశ.. అంటే ఏడో దశలో.. జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది. అందుకోసం మే 7వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు ఒక రోజు ముందు మోదీ నామినేషన్ వేయనున్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్‌ను ఏర్పాటు చేసింది.

# జలమండలిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ బృందం

హైదరాబాద్, మే1(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 2022 బ్యాచ్ కి చెందిన ఆరుగురితో కూడిన ట్రైనీ ఐఏఎస్ బృందం జలమండలిని సందర్శించింది. ఒకరోజు ఒరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి విచ్చేసి జలమండలి కార్యకలాపాల గురించి వారు తెలుసుకున్నారు. ఎండీ సుదర్శన్ రెడ్డి.. బోర్డు పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు.. భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. కోటి 30 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ మహా నగరానికి భారీ పైపు లైన్ల ద్వారా మంచి నీరు సరఫరా చేస్తున్న పద్ధతిని తెలిపారు. దీంతో పాటు నీటి శుద్ధి, వివిధ దశలలో నీటి శుద్ధీకరణ జరిగే ప్రక్రియ, క్లోరినేషన్, తుది దశగా హైదరాబాద్ కు భారీ మోటర్లతో పంపింగ్ వంటి అంశాల గురించి వివరించారు. రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్.. జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ, ఐటీ, ట్యాంకర్ బుకింగ్- డెలివరీ, మెట్రో కస్టమర్ కేర్, స్కాడా సిస్టం, పని చేసే ప్రాంతాల్లో కార్మికుల కోసం జలమండలి చేపట్టే రక్షణ చర్యలతో పాటు.. ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి, హడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్- 1, 2 ప్రాజెక్టులు, వంద శాతం




మురుగు శుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నగర ప్రజలకు సుదూర ప్రాంతాల నుంచి సరఫరా చేసే విలువైన నీటిని వృథా చేయకుండా జలమండలి ఎప్పటికప్పుడు చేపట్టే అవగాహన కార్యక్రమాల్ని వివరించారు. వాన నీటి సంరక్షణ పద్ధతులను వివరించే థీమ్ పార్కును జలమండలి నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ థీమ్ పార్కులో భవిష్యత్తు తరాలకు




వాన నీటిని ఎలా ఒడిసి పట్టాలో తెలిపే వివిధ పద్ధతుల్ని ఉన్నట్లు వివరించారు. వీటితో పాటు రాబోయే 50 ఏళ్లలో చేపట్టే భవిష్యత్తు కార్యాచరణ గురించి కూడా తెలిపారు.అనంతరం వారు మినీ జెట్టింగ్, సిల్ట్ కార్టింగ్, ఎస్పీటీ వాహనాలతో పాటు.. రోబోటిక్ సీవర్ క్రాక్ తదితర యంత్రాల పని తీరును డైరెక్టర్ ఆపరేషన్స్ - 1 అజ్మీరా కృష్ణ వివరించారు.

# పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప




మే డే ఉత్సవాలలో ప్రసంగిస్తున్న చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి సతీమణి సీతా రెడ్డి



కాటేదాన్ లో మే డే ఉత్సవాలలో కార్మిక జెండా ఎగరవేస్తున్న ఏఐటీయూసీ నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి



మేడే ఉత్సవాలలో పాల్గొన్న కార్మికులు

### ఏఐటీయూసీ నాయకులు జైపాల్ రెడ్డి
### కార్మికులు నిరంతరం హక్కుల కోసం పోరాటం చేయాలి

రాజేంద్రనగర్, మే 1(ప్రభాత ఉదయం): 138వ మేడే దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మైలార్దేవ్పల్లి డివిజన్లోని కాటేదాన్ ప్రాంతంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి సీతా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది . ఈ సందర్భంగా సీతా రెడ్డి మాట్లాడుతూ... దేశంలో మోడీ ప్రభుత్వం కనీస వేతనాలు అమలుపరచడం లేదని కార్మికుల పట్ల కర్కశమైనటువంటి నిర్ణయాలు తీసుకొని కార్మిక శ్రేయస్సు కోసం ఏమాత్రం ఆలోచించడం లేదు నేటి బిజెపి మోడీ ప్రభుత్వం అని పేర్కొన్నారు. అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ ట్రేడ్యుల ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి కి కార్మికుల మద్దతును ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. రాహుల్ గాంధీ ని ప్రధాని మంత్రి చేయాలంటే తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి టి ఆనంద్, అధ్యక్షులు వై సాయిలు, సహాయ కార్యదర్శి ఏ రాజు, సిపిఐ పార్టీ నాయకులు జే ఆనంద్ గౌడ్ , విజయనంద్ గౌడ్ , సదానందం గౌడ్ , సత్యం , కాజా భాయ్ , ఆంజనేయులు , అనంత మోహన్ గౌడ్ , మైలార్దేవపల్లి డివిజన్ కోఆర్డినేటర్ సామా ఇంద్రపాల్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ ధనుంజయ , రవీందర్ రెడ్డి , నరసింహ యాదవ్ రాజ్ కుమార్ ,ఓం ప్రకాష్ , సతీష్ , సాయి రెడ్డి , శాంతా సవితారెడ్డి రేణుక, రవీందర్ ,కిషోర్, శ్రీనివాస్, శివ ,ఉస్మాన్, యాదయ్య ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలుగు చెరువు మహేష్

## ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి
# పలుగుచెరువు మహేష్

బుద్వేల్, మే1(ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పలుగుచేరువు మహేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ లో చేరారు. ముఖ్యమంత్రి నివాసంలో తన అనుచరులతో కలిసి చేవెళ్ల ఎంపీ అబ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి , రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డితో కలిసి పలుగుచెరువు మహేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన అనుచరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుగు చెరువు మహేష్ ను స్వయాన ఆహ్వానించడం జరిగింది. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో మీ నాయకత్వం నిరూపించుకోవాలని మంచి భవిష్యత్తు ఉంది నేనున్నాను ఎంపీ రంజిత్ రెడ్డి ని గెలిపించుకొని మల్లి స్వయంగా కలవాలని ముఖ్యమంత్రి తెలిపారు. పలుగుచెరువు మహేష్ తో పాటు సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్, మహేందర్, విశాల్, మహేష్, అరుణ్ బాబు , సురేష్ , ప్రశాంత్ , శాంతి కుమార్, కిషోర్, శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో కలిశారు



ఉప్పర్ పల్లిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే మేలు

### తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్,అధికారంలో ఉంది
### కేంద్రంలో కాంగ్రెస్ వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు
### ఉప్పరపల్లిలో ఇంటింటి ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్

బుద్వేల్, మే1(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా అని, పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి ఉప్పర్ పల్లి బస్తీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేవెళ్ళ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సోదరి సురేఖ గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డివిజన్ ప్రసిడెంట్ బొక్క ప్రభాకర్ రెడ్డి, పలుగు చెరువు మహేష్,జాన్ పాల్, పుస్తలక ప్రశాంత్,కాటి దేవి,పెండ్యాల శ్రీధర్, సిరాజ్,రమేష్, అమర్నాథ్,నరేందర్, జ్ఞానేశ్వర్,ప్రవీణ్ యాదవ్,శ్రీకాంత్, ఉమామహేశ్వరి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బుక్ విడుదల చేస్తున్న రిజిస్టర్ డాక్టర్ రఘురాం రెడ్డి

## రైతుల ముంగిటకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం

### విశ్వవిద్యాలయం రిజిస్టార్ డాక్టర్ రఘురాం రెడ్డి

రాజేంద్రనగర్, మే 1(ప్రభాత ఉదయం)ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని రైతుల ముంగిటకు తీసుకెళ్లాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యా లయం రిజిస్టర్ డాక్టర్ రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం మూడు రోజుల పాటు నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, విస్తరణ విభాగం, రాష్ట్ర స్థాయి సాంకేతిక కార్యక్రమం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలకు అనుగుణమైన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించేందుకు విస్తరణ శాస్త్రవేత్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.అంతకుముందు 2024-25 సంవత్సరానికి సంబంధించిన టెక్నికల్ రిపోర్టును విస్తరణ సంచాలకులు డాక్టర్ వి. సుధారాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందించారు. విస్తరణ కేంద్రాల ద్వారా చేపడుతున్న వివిధ పథకాలు కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో 2024-25 వార్షిక సంవత్సరంలో పదవీ విరమణ పొందునున్న శాస్త్రవేత్తలను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ నెల 3వ తేదీ వరకు ఎస్ ఎల్ టి పి నిర్వహించనున్నారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రిజిస్టర్ డాక్టర్ రఘురాం రెడ్డి



బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న సరికొండ వెంకటేష్

## బీఆర్ఎస్‌లో తెలంగాణ ఉద్యమ కారులను పట్టించుకోలేదు: సరికొండ వెంకటేష్

బుద్వేల్, మే1(ప్రభాత ఉదయం) : తెలంగాణ ఉద్యమ కారులను బీఆర్ఎస్ పార్టీ గుర్తించ లేదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సరికొండ వెంకటేష్ ఆరోపించారు . తనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బి ఆర్ ఎస్ కు రాజీనామా చేసినవారిలో తెలంగాణ ఉద్యమ కారులు చలసాని విష్ణుమూర్తి , రాపోలు సత్తయ్య , కె సత్యనారాయణ గౌడ్ తో పాటు నాయకులు ఆడికె అర్జున్ , నాగని ప్రకాష్ , జీవన్ గౌడ్ , పూల అజయ్ కుమార్, అర్జున్ గౌడ్, గడ్డం శంకర్, మనోజ్ గోష్నివాల్, బాలకృష్ణ యాదవ్ , సురేష్ గౌడ్ , అభి, గణేష్ , ప్రసాద్, నాని, నరేందర్ రెడ్డి , సత్యనారాయణ, సాయి లు ఉన్నారు.



శివరాంపల్లి లోని విద్యుత్ కార్యాలయం మే డే జెండా ఎగరవేస్తున్న ఇతహాద్ యూనియన్ ప్రతినిధులు

## రాజేంద్రనగర్ విద్యుత్ కార్యాలయంలో మేడే వేడుకలు

రాజేంద్రనగర్, మే 1(ప్రభాత ఉదయం) శివరాం పల్లి లోని విద్యుత్ డి ఈ కార్యాలయం ఆవరణలో ఇతెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ విద్యుత్ డివిజన్ ఇతెహాద్ యూనియన్ నాయకులు షేక్ అహ్మద్,యన్. లక్ష్మీ నారాయణ, యం డి. రియాజ్, జి.వెంకన్న, ఎండి జావిద్ ఖాన్, షేక్ వహీద్, ఆసిఫ్, బాలు , జహంగీర్, యూనుస్ ఖాన్ లు పాల్గొన్నారు.



శివరాంపల్లి లోని విద్యుత్ కార్యాలయం మే డే జెండా ఎగరవేస్తున్న ఇతహాద్ యూనియన్ ప్రతినిధులు

## రాజేంద్రనగర్ విద్యుత్ కార్యాలయంలో మేడే వేడుకలు

రాజేంద్రనగర్, మే 1(ప్రభాత ఉదయం) శివరాం పల్లి లోని విద్యుత్ డి ఈ కార్యాలయం ఆవరణలో ఇతెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ విద్యుత్ డివిజన్ ఇతెహాద్ యూనియన్ నాయకులు షేక్ అహ్మద్,యన్. లక్ష్మీ నారాయణ, యం డి. రియాజ్, జి.వెంకన్న, ఎండి జావిద్ ఖాన్, షేక్ వహీద్, ఆసిఫ్, బాలు , జహంగీర్, యూనుస్ ఖాన్ లు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

### సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్...

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలలో మరియు పలు బస్తీల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోర్టు లను తెచ్చి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ శ్రమ దోపిడీ దొంగలకు అండగా ఉంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే 'మే డే' అమరవీరులకు నిజమైన నివాళి అన్నారు. దేశంలో నిరుద్యోగం ఎప్పుడు లేనట్లు పెరిగిందని, వారి ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే కాదు కరోన కాలంలో పీఎం నిధి ఫండ్ లక్షల కోట్లు మాయం చేశారు. దేశం మొత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే కోట్లు మాయం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలకు బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి బీజేపీతో ప్రమాదం వచ్చేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సయ్య, శ్రీధర్, రాజులు, పి. శంకర్, చైతన్యరెడ్డి, నగేష్ సతీష్, సుగుణ, ఆనంద్, స్వామి, భాష, లేజర్, జగన్, మోహన్ రావు, మల్లేష్, లక్ష్మీ, హరిదాస్, సుధాకర్, సునీల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వీసా గడువు ముగిసిన ఇక్కడే ఉంటున్న విదేశీయుల నివాసాలలో పోలీసుల తనిఖీలు



తనిఖీలలో పోలీసులు

బుద్వేల్, మే1(ప్రభాత ఉదయం) : వీసా గడువు ముగిసిన నగర శివారు ప్రాంతాలలో ఉంటున్న నైజీరియా, ఉగాండా దేశాలకు చెందిన యువకుల కోసం బుధవారం రాజేంద్రనగర్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బండ్లగూడ సన్ సిటీ ప్రాంతంలో రాజేంద్రనగర్ ఏసిపి టి శ్రీనివాస్ , రాజేంద్రనగర్ , మైలార్ దేవ్ పల్లి ఇన్స్ పెక్టర్లు బి. నాగేంద్రబాబు, పి మధులతో పాటు 100 మంది పోలీసులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం5:15 నిమిషాలకు పోలీసులు సన్ సిటీ కి చేరుకున్నారు. చాలా మంది యువకులు తలువులు తీయలేదు. పోలీసులు కిటికీలలో నుంచి చూసి తలుపులు తీసే విధంగా చేశారు . 11 మంది నైజీరియన్ లను తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు.




బండ్లగూడ సన్ సిటీలో తలుపులు తీయక పోవడంతో కిటికీ లలోనుంచి చూస్తున్న పోలీసులు

"10వ తరగతిలో ప్రగతి విద్యానికేతన్ ప్రభంజనం"

పాతబస్తీలో కొత్త ఒరవడితో ముందుకు దూసుకుపోతున్న ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు నూతన ఒరవడి సృష్టించారు. 100% ఉత్తీర్ణత సాధించి తమకు సాటి ఎవరూ లేరని నిరూపించారు.

ప్రగతి విద్యానికేతన్ స్కూల్
శివగంగా నగర్, చత్రినాఖ, నియర్: చిత్రగుప్త టెంపుల్,
ఫోన్: 9177557306, 8179569286



PRANJALA REDDY 2422123151 GPA - 9.8
SAI SREEJA A 2422120123 GPA - 9.5
INDU SREE G 2422122909 GPA - 9.2
POOJA T 2422122080 GPA - 9.2
SADHANA K 2422121264 GPA - 8.8
SHIVA KUMAR G 2422117748 GPA - 8.5
AKSHAYA K 2422120834 GPA - 8.3
KRITHIKA P 2422118699 GPA - 8.0
KRUPA VARSHINI M 2422121190 GPA - 7.8
SAI DULU V 2422118078 GPA 7.8
PADMAVATHI K 2422121866 GPA 7.8
RAJESH P 2422122781 GPA - 7.7
HARSHITH K 2422118376 GPA - 7.3
KEERTHANA D 2422120704 GPA - 7.2
SHIVA DEEPIKA S 2422121316 GPA - 7.8
AMITH RAJ 2422118984 GPA - 6.8
SIDHARTH Y 2422117670 GPA - 6.7
ASHWINI K 2422117586 GPA - 6.7
HEMANTH M 2422118794 GPA - 6.2
AVINASH B 2422119647 GPA - 6.2
VINAY M 2422117862 GPA - 6.0

అడ్మిషన్లు ప్రారంభమైనవి.
సంప్రదించాల్సిన నెం. 9177557306, 8179569286

## జలమండలిలో 7 మంది ఉద్యోగులు పదవీ విరమణ

జలమండలిలో పదవి విరమణ చేసిన ఉద్యోగులను సన్మానించిన ఎండి సుదర్శన్ రెడ్డి



రాజేంద్రనగర్,(ప్రభాత ఉదయం): జలమండలిలో 7 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు .జల మండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏడుగురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు.వీరిలో క్యూ సి,విసి వింగ్ సీజీఎం భీమ్ రావు,సెంట్రల్ స్టోర్ డివిజన్ జనరల్ మేనేజర్ రఘునందన్ రెడ్డి సహా వివిధ స్థాయిల్లో పనిచేసే మరో అయిదుగురు ఉన్నారు.వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి,అధికారులు,సిబ్బంది వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సీజీఎంలు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,విజయరావు,వినోద్ భార్గవ,టీవీ శ్రీధర్,దశరథ్ రెడ్డి,నాగేందర్ కుమార్,జీఎంలు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సొంతగడ్డపై చెన్నైకు షాకిచ్చిన పంజాబ్

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో కీలక మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు పంజాబ్ చేతిలో ఓడిపోయింది. చెన్నై వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్.. 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సీఎస్కే నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని 17.5 ఓవర్లలో ఛేదించింది. టోర్నీలో నాలుగో విజయాన్ని నమోదు చేసింది. అటు చెన్నై సూపర్ కింగ్స్ ఆడిన పది మ్యాచుల్లో ఐదింట్లో ఓడి.. మరో ఐదింట్లో గెలుపొందింది.**

## కీలక మ్యాచ్‌లో ఘన విజయం..





ప్రస్తుత సీజన్‌లో ఆ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. ఈ విజయంతో పంజాబ్ ప్లేఆఫ్ ఆశలు అలాగే ఉన్నాయి. 4 విజయాలతో ఆ జట్టు 8 పాయింట్లు సాధించింది. దీంతో పంజాబ్ ప్లేఆఫ్ ఆశలు అలాగే ఉన్నాయి. పాయింట్ల పట్టికలో ఆ జట్టు 7వ స్థానానికి చేరుకుంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. చెన్నై 20 ఓవర్లలో 7 వికెట్లకు 162 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో పంజాబ్ 17.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ సామ్ కుర్రాన్ 26 పరుగులతో నాటౌట్ గా, శశాంక్ సింగ్ 25 పరుగులతో నాటౌట్ గా వెనుదిరిగారు. ఓపెనర్ జానీ బెయిర్‌స్టో 46 పరుగులు, రిలే రూస్ 43 పరుగుల ముఖ్యమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. శార్దూల్ ఠాకూర్, రిచర్డ్ గ్లీసన్, శివమ్ దూబేలకు ఒక్కో వికెట్ దక్కింది. అంతకుముందు పంజాబ్ కింగ్స్‌కు చెన్నై సూపర్ కింగ్స్ 163 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. చెన్నై 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సీఎస్కే తరఫున కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 48 బంతుల్లో 62 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో అతను నాలుగో అర్ధ సెంచరీ సాధించాడు. గైక్వాడ్‌కి ఇది వరుసగా మూడో 50o స్కోరు. అజింక్యా రహానే 29 పరుగులు, సమీర్ రిజ్వీ 21 పరుగులు, ఎంఎస్ ధోని 14 పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లలో రాహుల్ చాహర్, హర్‌ప్రీత్ బ్రార్ 2-2 వికెట్లు తీశారు. కగిసో రబడా, అర్ష్‌దీప్ సింగ్‌లకు చెరో వికెట్ దక్కింది.

### రెండు జట్ల ఇంపాక్ట్ ప్లేయర్లు:

పంజాబ్ కింగ్స్: ప్రభ్‌సిమ్రాన్ సింగ్, లియామ్ లివింగ్‌స్టోన్, రిషి ధావన్, విధ్వత్ కవేరప్ప, హర్‌ప్రీత్ సింగ్ భాటియా
చెన్నై సూపర్ కింగ్స్: సమీర్ రిజ్వీ, ముఖేష్ చౌదరి, సిమర్జీత్ సింగ్, షేక్ రషీద్, ప్రశాంత్ సోలంకి

### ఇరు జట్లు:

పంజాబ్ కింగ్స్ (ప్లేయింగ్ ): జానీ బెయిర్‌స్టో, సామ్ కర్రాన్(కెప్టెన్), రిలీ రోసోవ్, శశాంక్ సింగ్, జితేష్ శర్మ(కీపర్), అశుతోష్ శర్మ, హర్‌ప్రీత్ బ్రార్, హర్షల్ పటేల్, కగిసో రబడ, రాహుల్ చాహర్, అర్ష్‌దీప్ సింగ్.
చెన్నై సూపర్ కింగ్స్ (ప్లేయింగ్): అజింక్యా రహానే, రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), డారిల్ మిచెల్, మొయిన్ అలీ, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని (కీపర్), శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, రిచర్డ్ గ్లీసన్, ముస్తాఫిజుర్ రెహమాన్.



# హార్దిక్‌కు రెండోసారి జరిమానా

ఢిల్లీ: ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా ఐపీఎల్-17లో రెండోసారి జరిమానా ఎదుర్కొన్నాడు. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో భాగంగా నిర్దేశిత సమయంలో ఓవర్ల కోటాను పూర్తిచేయకపోవడంతో అతడిపై ఫైన్ పడినట్టు బీసీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది. హార్దిక్‌కు రూ.24 లక్షల జరిమానా విధించగా జట్టు సభ్యులకు మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత లేదా రూ.6 లక్షల ఫైన్ (ఏది తక్కువైతే అది) విధించినట్టు బీసీసీఐ వెల్లడించింది. గతంలో పంజాబ్‌తో మ్యాచ్‌లోనూ హార్దిక్ జరిమానాకు గురయ్యాడు.



# భారత్ మ్యాచ్‌లన్నీ లాహోర్‌లోనే!

## ఐసీసీకి పాకిస్థాన్ ప్రతిపాదన

కరాచీ: వచ్చే ఏడాది జరగాల్సి ఉన్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిస్తున్న పాకిస్థాన్.. భారత్‌ను ఎలాగైనా తమ దేశానికి రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ మెగా టోర్నీ కోసం లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికలను ఖరారుచేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ).. భారత్ ఆడే మ్యాచ్‌లను లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో మాత్రమే జరిపిస్తామని, భద్రత విషయంలో టీమ్‌ఇండియాకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఐసీసీకి విన్నవించనున్నట్టు బోర్డు వర్గాల సమాచారం. అయితే ఈ ప్రతిపాదన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)ని సంప్రదించకుండానే చేస్తున్నట్టు తెలుస్తోంది.

## నేడు హరిహరవీరమల్లు

# టీజర్ విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్‌లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్‌రావు నిర్మిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' ఈ సినిమాకు సంబంధించి ఇటీవల మేకర్స్ ఓ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో టీజర్ విడుదల అని తెలిపిన మేకర్స్.. తాజాగా టీజర్ ఎప్పుడు విడుదల కాబోతుందో తెలియజేశారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్‌కు సంబంధించి తాజాగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. టీజర్‌ని గురువారం అంటే 2వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలుపుతూ.. ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్‌లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వీరమల్లు' గెటప్ షెడ్ కనిపిస్తోంది. చేతిలో పవర్ ఫుల్ కత్తితో యుద్ధానికి సిద్ధమైన సైనికుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఆగిపోయినట్లుగా ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీ కావడంతో.. ఇక ఈ సినిమా సెట్స్‌కి వెళ్లడమే కష్టమే అనేలా వచ్చిన వార్తలకు నిర్మాత ఏఎం రత్నం.. ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు టీజర్ వదిలి.. అలాంటి వార్తలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయబోతున్నారు. ఎన్నికల అనంతరం పవన్ కళ్యాణ్ ఈ సినిమా బ్యాలెన్స్ షూట్‌లో పాల్గొనున్నారని తెలుస్తోంది. టీజర్ గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది.పవన్ కళ్యాణ్ కెరీర్‌లో తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరిహరవీరమల్లు రెండు పార్టులుగా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే లాంచ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కళ్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు కూడా చేస్తున్నాడు.



# కైకేయిగా లారాదత్తా అంటూ ప్రచారం

## రామాయణంలో అవకాశం వస్తే తప్పక నటిస్తానని వెల్లడి

బాలీవుడ్ సినీ ప్రముఖులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ చిత్రంలోని నటీనటుల ఎంపికపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాకపోయినా సోషల్ మీడియాలో రకరకాల పేర్లు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా తాను కైకేయి పాత్రలో నటించనున్నట్లు వస్తోన్న వార్తలపై బాలీవుడ్ నటి లారా దత్తా స్పందించారు. 'రామాయణ'పై వస్తోన్న చాలా రూమర్స్ నేనూ వింటున్నాను. వాటి గురించి పట్టించుకోవట్లేదు. కానీ, వాటిని వినడం నాకు ఆనందాన్నిస్తుంది. ఎందుకంటే అంత గొప్ప సినిమాలో నటించాలని అందరూ కోరుకుంటారు. అవకాశమిస్తే అందులోని చాలా పాత్రలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. శూర్పణఖ, మండోదరి, కైకేయి.. వీటిల్లో ఏ పాత్ర ఇచ్చిన నేను పోషిస్తాను' అని చెప్పారు. ఇక ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు జోరుగా ప్రచారమవుతోంది. ఇప్పటికే దీని చిత్రీకరణ ప్రారంభమైందని కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## ట్రెండింగ్ అవుతున్న

# పుష్ప సింగిల్ ప్రోమో లుక్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప.. ది రూల్ . ఈ మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇస్తూ ఫస్ట్ సింగిల్ ప్రోమో పుష్ప ను లాంఛ్ చేయగా.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫుల్ సాంగ్ లాంఛ్ కంటే ముందు ఏదో ఒక లుక్ విడుదల చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. ఇండియా మాస్ సెన్సేషన్ పుష్పరాజ్ ఇక్కడ.. బ్లాక్ బస్టర్ సాంగ్‌తో స్వాగతం పలుకుదాం.. అంటూ సుమోలో నుంచి స్టైలిష్‌గా దిగుతున్న లుక్ పుష్ప పుష్ప సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది. ఇవాళ సాయంత్రం 5:04 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతోపాటు బెంగాలీ భాషల్లో విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన తాజా స్టిల్ ట్రెండింగ్ అవుతోంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తు?న్నాడు. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.